# సౌరాజ్జానికి శోషొచ్చింది

బండారు లక్ష్మి

సరిగ్గా ముప్ఫయ్ అయిదేళ్ళ క్రితం

ఈరన్న సంత నుంచి గవిడిగేదెను తోలుకొస్తుంటే–

"యిద్దరికీ ఈడూ జోడూ సరిపోయింది" అనేవారు చూపి నోళ్ళు.

యిప్పుడంతా మారిపోయింది.

గేదెల్లోనూ– గేదెలు కాచే మనుషుల్లోనూ మార్పు రాపోతేనేం, సౌరాజ్జ మొచ్చింది.

ఎక్కడ జూసినా అభివృద్ధే. అభివృద్ధి పురోభివృద్ధి చెందిపోయి, రోజూ పేపర్లు నిండిపోతున్నాయి. ఆఫీసర్ల బొజ్జలు నిండిపోతున్నాయి. వ్యాపారస్థుల పెట్టెలు నిండిపోతున్నాయి. నాయకుల పదవులు పెరిగిపోతున్నాయ్ వినాయకుల పరపతి పెరిగిపోతోంది.

ఏ మైకు చెప్పినా అభివృద్ధే-ఏరేడియో



## కాలమ్ వాటని కథ

హయగ్రీవరావు పాఠక మహాశయుల హృదయాల్లో సుస్థిరంగా నిలిచిపోయిన మహా రచయిత కాకపోయినా, అతను కథలు బాగానే రాస్తాడు. శైలి బావుంటుంది. శిల్పం మోడరేట్ గా ఉంటుంది. ఎన్నుకున్న విషయం కూడా గొప్పగా ఉంటుంది. అతను ఏది రాసినా చదివింప జేసేదిగా ఉంటుంది.

ఇన్ని క్వాలిఫికేషనున్నా అతని రచన ఒకటీ పత్రికలో రాలేదు. రాసిన కథలు తిరుగు టపాలో వచ్చేయటమో, చెత్తబుట్ట పాలై పోవటమో జరిగిపోతుందేది.



యిలా లాభం లేదని చెప్పి, హయగ్రీవరావు, తను రాసిన కథలన్నీ చక్కగా ఫెయిర్ చేసి, ఓ శుభ ముహూర్తాన విజయవాడ ప్రయాణం కట్టేశాడు. అక్కడ—

ఓ పత్రికాఫీసుకి వెళ్ళి, ఎడిటర్ని కలిసి, తనెవరో, ఏ పనిమీద వచ్చాడో చెప్పేడు. తరువాత, తను రాసిన కథలు చదివి వినిపించేడు.

## అముద్రిత రచయిత

తను రాసిన కథలు యించుమించు అన్ని మాగ్జైన్లలోనూ వచ్చేయని అబద్ధమాడేడు.

"అన్నిట్లోనూ వచ్చి తమ పత్రికలోనే రాలేదా?" అని అనుకుంటాడేమోనని ఐదారేళ్ళ క్రితం ఆ పత్రికలోనూ ఒక చిన్న కథానిక వచ్చిందని బొంకేడు చూడొచ్చేడా ఏవిటా అని.

"ఏవిటా కథ?"

అతను అలా ఆరా తీస్తాడని ఊహించని హయగ్రీవరావు గిక్కురుమనిపోయి, క్షణంలోనే తేరుకొని, అదే పత్రికలో ఎప్పుడో చదివిన చిన్న కథానిక గుర్తుకురాగా—

"ఒక కాకి కథ అనీ" అంటూ, ఆ కథ మొత్తం వివరించేడు.

ఆ కథ రాసింది సదరు ఎడిటరుగారే కావటంతో పాపం హయగ్రీవరావులో సత్తావున్నా, యిప్పటికీ అముద్రిత రచయితగానే మిగిలిపోయేడు— పాపం.

—పుష్ప త్రివాథ్

తిప్పినా అభివృద్ధే. సుంత్రాల్లో పస లేకపోయినా తుంపర్లకి లోటు లేదు.

ఈరిగాడు సీకట్నే సద్ది గెంజి తాగి, గొల్లబాబు కూడా బయల్దేరి వచ్చేడు దూడల సంతకి.

రెండు వేలుకి సంతకం పెట్టించుకొని, పద్దెనిమిదొందలు చేతిలో పెట్టేడు మండల వికాసాధికారి. ఆయన పాపం చాలామందికలాగే గేదెలు కొనుక్కోడానికి డబ్బిప్పించేడు.

ఆ మండల వికాసాధికారిగారి హయాంలో, ఆ సమితిఅభివృద్ధి మాటెలావున్నా, అధికారిగారి అభివృద్ధి మాత్రం బాగా జరిగింది. గొల్లబాబు పదెకరాల పూర్వు— పదెహేనెకరాల జీడి తోట మాత్రమే వుంది. అతడిని ఆర్థికంగా బలహీనుడిగా అభివర్ణించడానికి కరణానికి పచ్చ కాగితం ఫలహారం.

గేదెకి సుదుల్జూసి-కొమ్ముల్జూసి-తోక చూసి-అటుజూసి, యిటుజూసి గేదెను ఖాయం చేసేడు దళారి రాముడు. గొల్లబాబు చేతిలో పదహారొందలుచ్చుకొని గేదె గల ఆసామి చేతిలో పదిహేనొందలు పెట్టేడు దళారి. అరగంట అబద్ధాల ఖరీదు—చేతిలోని "దాం" కేసి గర్వంగా చూసుకొని మీసం తిప్పుకుంటూ అప్పలనరసమ్మ యింటేపు నడిచాడు రాముడు.

గొల్లబాబు జేబులో డబ్బులుతీసి లెక్కపెట్టేడు. రెండు వేల అప్పుకి—ఎదురుగుండా గేదె—వంద వరకూ రొక్కం మిగిలేయి.

అప్పనగానే గొల్లబాబు కెప్పుడు తాగే విప్పలాంటి సారా గుర్తు కొచ్చింది. నాలిక పీకింది. ఆలస్యం అమృతం విషం. పది కాగితం తీసి ఈరిగాడి చేతిలో పెట్టాడు.

"నేను రాత్రి బస్సుకొస్తాను. గేదెని భద్రంగా తోలుకెళ్ళి మీ సావుకారమ్మకి అప్పజెప్పెయ్." అంటూ గరుత్మంతుడిలా ఎగిరి పోయాడు సంతలోనించి.

గేదెని తోలుకొని బయల్దేరాడు ఈరిగాడు.

అరవయ్యేళ్ళు వంటి మీద కొచ్చి కరిగిపోయిన కొవ్వొత్తిలాగున్నారు ఈరన్న.

ఎండ యింకా పైకి రాలేదు. పెద్దలంతా వెళ్ళేక మనం వెళ్ళొచ్చు నన్నట్టు వినయంగా తాటి చెట్ల వెనక తప్పుకుంది సూర్యప్రభ.

మైలు రాయి దగ్గిర కొచ్చాక రొంటి నున్న డబ్బులు లెక్క జూశాడు ఈరన్న. గొల్లబాబిచ్చిన పదికాగితంకాక సరిగ్గా మూప్పావలావుంది.

బారులు తీరి నిలబడ్డ అప్సరసలందర్నీ ఒదిలేసి రైతు-పడుచును చేసుకుంటానన్న తెలుగు హీరోలాగ- ఈరన్న హోటళ్ళన్నీ వదిలేసి బడ్డీ దగ్గర ఆగేడు. పావలా పెట్టి వుడకేసిన కర్రపెండలం కొనుక్కున్నాడు. టీ నీళ్ళు తాగాలన్న కోరికని ఐదు కోసుళ్ళ దూరానికి వాయిదా వేసేడు. గేదెతోపాటు రోడ్డెక్కేడు.

పదికోసుళ్ళ దూరమంటే మొన్నటి వరకూ లెక్క—పత్రం వుండేదికాదు. ఆ రాత్రికి రాత్రి బయల్దేరి, సినిమాజూసి ఒచ్చేసేవాడు. అలాటిది....


చేవ చచ్చిన చింత కొమ్మలాగ.

పీక్కుపోయిన కళ్ళు—డొక్కుపోయిన దవళ్ళు. అంటుకుపోయిన పొట్టా ఎండుకుపోయిన గుండే-గజం బద్దల్లాంటి కాళ్ళు-కట్టెల్లాంటి చేతులూ-గేదె ప్రక్కన నడుస్తుంటే అది సిగ్గుపడి దూరందూరంగా తప్పుకుంటుంది— ముసిలోణ్ణి చేసుకున్న పడుచుపిల్లలాగా. రెండు కోసుళ్ళు నడిచేటప్పటికీ, ఎంతకీ పోని బిచ్చగాడి మీద కోపగించు కున్నట్టుగా ఎండ పెళ్ళుమని కాయడం మొదలెట్టింది. చెమట కక్కుతూ నడక వేగం పెంచేడు ఈరన్న.

నంబూరొచ్చింది. అంటే 'సగం దూరంవొచ్చేనన్నమాట' అనుకొని బస్టాండు దగ్గిరకొచ్చి చెట్టు క్రింద చతికలబడ్డాడు. స్కూలుపిల్లలు పుస్తకాలు మోసుకొని బడికి పోతున్నారు. మనవడు గుర్తుకొచ్చి అప్రయత్నంగా రొంటి నున్న పది రూపాయలనోటు తడుముకున్నాడు. శివయ్య ఏదో తరగతి పరీక్షకి పది రూపాయలు కట్టాలని పదిరోజుల్నించి అడుగుతున్నాడు.

"మీనాన్నొస్తే అడగరా నాకేటీ సంత. ఒకటా రెండా పదిరూపాయలు నేనెక్కడ తేను." అని యిసుక్కున్నాడు ఈరన్న. విన్నటి దాకా చూసేడు అళ్ళ బాబుకోసం. ఆడు రాలేదు. పిచ్చిగాని ఒత్తే మాత్రం అడి దగ్గర పది రూపాయలుంటాయా? జేబిలో పది పైసలు మిగిల్తే ఏబీడీయో కొనుక్కొని, కాల్చేసి ఒత్తాడుగానీ పైసల్తో చస్తే మాత్రం యింటి రాడు. ఆడి

సంగతేమన్నా కొత్తా! ఎద్దులా కష్ట పడ తాడు. ఏమి లాభం-సారా కొట్లో కూర్చొని కుడితిలా తాగుతాడు. అందుకే అందరూ ఆణ్ణి ఎద్దనే పిలుస్తారు. పేణం ఉసిగి ఆడి పెళ్ళాం ఈణ్ణొదలేసి మారుమను వెల్లి పోయింది. తాడూ బొంగరం లేని మన వడు తాతని పట్టుకున్నాడు.




శివయ్యని ఏ రైతుకాడెట్టినా ఏడాదికి పదికాటాల ధాన్యం కళ్ళ జూసును. కాని అన్నీ గవర్నమెంటే యిస్తాది. 'నువ్వేమీ యియ్యక్కర్లేదు సదువు మానిపించొద్దన్నాడు' మేస్టరు గారు. ఆడి బాబెలాగా ఎదవై పోయాడు. ఈడైనా కాత్త నాలు గచ్చరం ముక్కల్నేర్చుకుంటే బాగు వడ తాడేమో ననుకుంటే అన్నీ అంసపాదులే.

గవర్నమెంటోడు పుస్తకాలిస్తాడు— ఎవ్వుడూ- సంతురాత్రెల్లేక. ఏటాన్నాబం. ఏడాదికేడాదికీ కులం మారిపోతాదో ఏటో- తాసిల్దారు సంతకం పెట్టించి కాయితాలు తెచ్చుకోవాల. ఆ తాసిల్దారు సంతకం పెట్టాలంటే ముందు మునిసీబు- తరవాత ఇనస్పెక్టరూ సంతకం పెట్టాలి. ఆడికి ఈ పదీ కట్టెస్తే పదో క్లాసు అయిపోతాది. యింకెన్ని కళాసులు చదవాలో వుజ్జోగానికి.

అన్నీ అయ్య పది పేసవుతే వత్తాదేమో! ఏమో- ఏం వాత్తాదో ఆ సూరన్న కొడుకు పదేను కళాసుల మీద యింకో కళాసు ఎక్కువే సదివేడట. ఆడికి వుద్యోగం లేదు- సద్యోగం లేదు ఆడు సోకు జేసుకొని సువారి తిరుగుళ్ళు తిరిగ డవే గాని పనీ పాటా సెయ్యడు. 'అటు జ్జోగం రాదు- యిటు పనిలోకీ ఎల్లడు. రెండింటికీ సెడ్డ రేవడంటే ఆడే. యిప్పుడీడికి సాకలి కర్రూ మంగలి కర్రు యివ్వలేక సత్తన్నాను' అంటాడు సూరన్న. రెండిద్దెన్నూ- టీ నీళ్లూ పడ్డాక అడుగులు మళ్ళీ చురుగ్గా పడ్డం మొదలెట్టాయి ఈరిగాడికి.


# ఒకే బిళ్ళ నొప్పిని మాయం చేసే



# స్టాపేక్





తలనొప్పి, ఒళ్ళునొప్పి,
ఫ్లూ మరియు
పళ్ళ నొప్పులను
తృటిలో మాయం చేసే
ఉపశమనం కలిగించే
ఏకైక ఫార్ములా
ఒక్క మాత్ర

Adept-M/PP/101/84

# నిన్నెలా మరవను?

[బైరన్ రచించిన 'వెన్ వీ టూ పార్టెడ్' కవిత ఆధారంగా]



మౌన ముద్రను దాల్చి
మనము విడివడినాము
అశ్రుధారల గార్చి
ఆ రోజు విడినాము

మన గుండెలవియంగ
మౌనమ్ము తొలగంగ
కన్నీరు కారంగ
కాయముల్ వడకంగ
విరహమే తోడుగా
వీడిపొయ్యాము

కాల జలధిని ఈద
కంపించి పొయ్యాము
నీ కపోలమ్మపుడు
నిస్తేజమైపోయె

కౌగిటన్ పెగవీడె
శవిసె శైత్యమ్ము
అధరమందోష్ణమ్ము
అడగి మంచును కురిసె

నిరవధిక శోకమ్ము
నిరతమ్ము నెదలందు
నిలిపెనే ఆ ఘడియ
నిష్ఠుంళ విరహమ్ము

*　*

ఆనాటి చలిగాలి
అస్థులం గరచింది
హెచ్చరికగా దాని
ఈనాడు భావింతు

మాట తప్పితి నీవు
మలినమయ్యెను వలపు

నిలువెల్ల బాధతో
వినుగూర్చి వినుచుంటి
ఎవరైన నీ పేరు
ఎపుడైన నెత్తంగ
వీనులకౌ శూలాలు
విసరినట్లనిపించు.

*　*　*

ఏల ఏలా నీవు
చాల ప్రేమించావు
అది తలపగా నేను
అణువణువు వణకేను

నిను బాగ ఎరిగినా
నిన్ను నెరిగినవారు
ఏను నిన్నెరుగుటను
ఎరుగంగ లేరైరి.

కడలేని కాలమ్ము
కన్నీరు గార్చెదను
ఎడతెగని అశ్రువుల
ఇలపైని జార్చెదను

*　*

ఏకాంత సీమలో
ఈ వలపు పందిళ్ళ
ఉల్లములు పొల్లంగ
అల్లించినామే

విరహమ్ముతో నేను
విలపించుచున్నాను
మౌనమ్ముతో నేను
మగ్గుచున్నాను

ప్రేమలను పెంచావు
వెస నీవు మరచావు
నన్ను నమ్మించావు
నన్ను వంచించావు

కాలమ్ము గడిచాక
కనుపించగా నీవు
నిన్నెలా చూడను?
నిన్నెలా పిలవను?

కన్నీటి కుసుమాల
కైసేయనా నిన్ను
మౌన ముద్రను దాల్చి
మనసుతో చూడనా

కంపించు అధరాలు
కనుబొమల చలనాలు
భావ సందోహాలి
పలుకంగ జేయనా?

—తనమలూరు వెంకటశివయ్య

యింకో కోసుడు మింగేసేటప్పటికి జోడు గుచ్చుకోడం మొదలెట్టింది. చెప్పు చేత్తో పట్టుకొని చూసేడు. లోపల తాటి మట్టేసి కుట్టేసు లాగుంది గడ్డియ్య. తాటి పేళ్ళు తోలులో నించి పొడుచుకొచ్చి కాలుకి గుచ్చుకుంటున్నాయి. జోళ్ళు రెండూ తీసి చేత్తో పట్టుకొని నడక మొదలెట్టాడు.

తార్రోడ్డు మీద కాళ్ళు చుర్రుమంటు న్నాయి. గోచీ తప్ప యింకే ఆచ్ఛాదనా లేని శరీరం లోనించి చెమటను లాక్కొని "ఎండ" దాహం తీర్చుకొంటోంది. అందరితో పాటు నువ్వూనా అనుకున్నాడు ఈరిగాడు. ఛ! గేదికి నయ్యం కాళ్ళు కాలవు. ఈ మనిసి జనమ ఎత్తే కంటే గేదే సుకం అనిపించింది. మాడ్చేస్తున్న సూర్యుణ్ణి కాల్చేద్దామన్నంత కోపం వచ్చింది. ఎర్రగా చూద్దామనుకున్నాడు. 'ఎందుకులే అవి' వూరుకున్నాడు. అందుకే బతికి పోయాడు సూర్యుడు.

వూళ్ళోకి వచ్చేటప్పటికి వొళ్ళు తెలియ లేదు ఈరిగాడికి. ఎలాగొచ్చాడో గేదెని సావిట్లో ఎలాకట్టేడో-కుక్కిమంచంలో కూలబడి పోతుంటే "మామ్మా! తాతా నచ్చి పోయాడే" అన్న మనవడి కేక మాత్రం సుక్కల్లోకం నించి యినపడింది.

*　*　*

" రా- రేపన్నా ఒత్తారా మనుషులు! ఆకు ముదిరిపోతుంది " "సత్తెం. సెప్పొచ్చేనండి. రేపు యాభై మంది కావాలని. రేప్పొద్దున్నే ఎల్లి ఆల్నెంచేసుకుని నాను పొలం వెల్లిపోతాను. తవరు యిట్నొం చొచ్చియ్యండి." ఆరడగుల కర్ర కర్రంత మనిసి- అరుక్కి దూరంగా చేతులు కట్టుకు నిలబడ్డాడు సుబ్బుడు.

పంతులుగారి యిరవయ్యేకరాల్నీదుక్కి దున్నిందగ్గర్నించీ పురికట్టే వరకూ చెమటోడ్చి పండించే పాలేరు. కన్న తల్లయినా చంటి పిల్లని కాసేపు ఏమరుస్తాదేమో గాని సుబ్బుడు మాత్రం పొలాన్ని క్షణం మరవడు.

పంతులు యింకా పట్టు పంచెతోనే వున్నాడు. యింట్లోనించి తాలింపు వాసనలు ఘమ ఘమలాడుతూ అరుగు మీద కూర్చున్న పంతులు గారికీ అరుక్కింద నిలబడ్డ సుబ్బుడికీ ఒక్కలాగే నోరూరిస్తున్నాయి.

"కూలి ఎనిమిది రూపాయలేనయ్యా. సుబ్బరాజు గారలాగే యిచ్చేనారంట." అన్నాడు జడుస్తూ సుబ్బుడు.

"అసలు నీత్తప్పురా. గాడిద కొడకా! నాకనవసరంగా నాలుగొందలు నష్టం." కూలి పెరిగిందనీ సరికి పంతులు గారి కోపం తారా మండలాన్నందుకుంది.

"మొన్న తపుఘ వర్సం వొత్తాదన్నా రని" నీళ్ళు నమిలాడు సుబ్బడు. "అయ్య దేవుడో! నానింకేటి సెయ్యన్రోయ్!" ఆవగొంతుకు యినపడి సూసేడు సుబ్బడు.

పేటలో జనం పదిమంది దాకా వుంటారు. మంచంవళంగా ఈరిగాడ్ని మోసుకొచ్చేరు.

ఆడి పెళ్ళాం గన్నెమ్మ గుండె బాదుకొని ఏడుస్తోంది.

పంతులుగారు దానివైపు చూసేరు. గాలి తీసిన తిత్తిలా వుంది. పడుచప్పుడు వూసుపుకొచ్చేది పొలానికి.

గుళ్ళో కొబ్బరికాయలు చూడగానే గన్నెమ్మ గుర్తుకొచ్చేది ఆ రోజుల్లో.

"ఏవిట్రా గొడవ?" అరుగు దిగకుండానే అడిగాడు పంతులుగారు. "గూడెం వెల్లి,గేదిని తోలుకోచ్చేడండి సంతనించి. ఆ మట్న పడిపోనాడు. దెయ్యంరోగవొచ్చినట్టు. తవురే యిండీసను సేత్తారని ఆమట్న తీసుకొచ్చేసినాం" చెప్పేడు మాలక్ష్మి.

"అసలు ముక్కు దగ్గిర ఏలెట్టి సూసేరా! పొద్దున్నే పట్టించేసినట్టున్నాడు ఎదవ. ఎండకి గుడ్లు పేలిపోయాయేమో" విసుక్కున్నాడు పంతులుగారు.

"గుండికాయి కొట్టుకుంటున్నాదయ్యగోరూ. మీరు గమ్మని అదాగి పోకుండా ఏదో ఒకటి సెయ్యండి బాబ్బాబు!" ప్రతిమిలాడాడు రాముడు.

"మొహం మీద కాసిని చల్లనీళ్ళుజల్లి సోడా పట్టించండి వాడే లేస్తాడు" నిస్పాక్షరంగాఅన్నాడుపంతులుగారు. "అయ్యన్నీ సేసేవండి గుటకళ్ళేదు. తవురు బేగి...."

"యిప్పుడు వాణ్ని ముట్టుకోడం ఎలా కుదుర్తుందిరా శనివారంపూటా! నేనింకా భోజనంకూడా చెయ్యలేదు." సుదురు చిట్లించాడు పంతులుగారు.

"మళ్ళీ తానం చేసెద్దురు గాని లెగండి బాబూ. తపురలాగంటే ఎలాగ. అవతల మడిసి పేణం." అంది సత్తులు. "అబ్బో శాస్త్రం యిక నీ దగ్గిర నేర్చుకోవాలి". వెటకారమాడేడు పంతులు. అరుగుమీద నుంచి అరంగుళంకూడా కదలకుండా.

"అయితే బాబూ ఈణ్ణేటి సెయ్యమంటారు?" అడిగేడు మాలక్ష్మి నిస్పృహగా.

"అందర్నీ ఏం జేస్తున్నారో వీడినీ అంతే." అంటూ పడమటివైపు చూపించాడు నవ్వుతూ.

అందరి మొకాలు జేవురించాయి.

"ఒరే శేషూ! ఆ రేకు పెట్లో రెండు మాత్రలుంటాయి యిలా పట్రా. ఊ. యివిగో యివి చిదగ్గొట్టి పాలల్లో కలిపి నోట్లో పొయ్యండి. సాయంకాలానికి బావుంటే తీసుకు రండి." యికతనుచెయ్యవలిసిందేమీలేనట్టు పంతులు యింట్లోకి నడిచాడు.

అప్పుడుదాకా నోరు మెదపకుండా నింబద్ధ మునియ్యకి ఒళ్ళు మండుకొచ్చింది. కేంద్రగించి వుమ్మేసి—

"నడండ్రా పోదాం. దాష్టీకానికి దరమ్మా—గుడ్డి కన్నుకి సూపూ వుందవంట. ఆడి దాట్టీకవలా ఏడిపిస్తుంది. యింకో డాట్టరులేక ఆడికంత ఎక్కువయిపోయింది. కాత్తంత ఊతకల్లు పొయ్యండి. ఆదేలేసి కూకుంటాడు." అన్నాడు కర్ర నేలకేసి కొట్టి.

అతని మాటలకందరూ వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు. "సూసేవురా సుబ్బిగా. ఆళ్ళవసరంవొత్తేకాళ్ళాఏళ్ళాపడిపోతారు. పోని వైద్యుడు కదా ఎప్పుడే అవసరం వుంటాదోనని ఒక రూపాయి కూలి తగ్గిస్తారా! యిటువంటి మనుషులకోసం—నా మడీ—ఆచారం అన్నీ మంట గలిసిపోయినా సరే—శనివారంపూటా వుపవాసంతో యింజక్షన్ చెయ్యాలట. వాడిని ముట్టుకొని. అర్ధగాడిదలు—మీ జాతికేంజేసినా ఒకటే. విశ్వాసం వుండదు."

తనని తిడుతుంటే ఎప్పుడూ పట్టించుకోని సుబ్బన్నకి తన జాతిని తిట్టేటప్పటికి సర్రుమంది.

ఆ చేతిలోని కర్ర. ఈచేతిలోకి మార్చుకున్నాడు. నెమ్మదిగానే అన్నాడు సుబ్బన్న.

"సిత్తం. మా జాతంతేలేండి. యిస్వాసంలేదు. అందుకే యిలాగున్నాం. ఆ మాటలాగుంచండి బాబూ—

మీకు అత్తమానం శనోరాలూ. ఏకాశులూ. తద్దినాలు.మాసికాలూ ఏటేటో వొత్తాయిగందా-ఆయాళకూడా మాంకోసిన దాన్నేం ఒండిత్తె మైలుగదండే. నామాటిని సేలు ఎవరిసేతన్నా మడిగా కోయించండయ్యా! రేపు యాభై మందిని కుదుర్చుకోండి. సేను పడిపోతంది. నేనెల్లొత్తాను. ఆడెలాగున్నాదో ఎల్లి సూసుకోవాలగందా. లేపోతే ఆల్లూ యిసోసం లేనోడంటారు."

సుబ్బడు చెవిలో నుంచి సుట్టతీసి నోట్లో పెట్టుకొని దర్జాగా వెళ్ళిపోయాడు.వెనక్కి చూడకుండా గూడెంవైపు నడిచాడు. "ఒరే సుబ్బులూ" లావాక్కింతయు లేదు అన్నట్టుగా అరుస్తూ అరుగు దిగి పోయాడు పంతులు.


నెత్తి మీద సూర్యుడు చుర్రుమన్నాడు. సూర్యుడిలాక్కాదు నెయ్యలా లాగ.

*

---

## కొమ్మల్లో దీపాలు

మేఘాల చేత
నిర్దాక్షిణ్యంగా నెట్టి వేయబడిన
వాన చుక్క-
ఆకు దోనెలో పడి-
ప్రయాణం చేస్తోంది కులాసాగా!
కొమ్మల రెమ్మలన్నీ-
తమ వాకిళ్ళ ముంగిళ్ళ ముందు-
రంగు రంగుల గుబాళించిన-
దీపాల్ని చెక్కుతున్నాయి!!



సుగంధాల కాంతిధారలన్నీ
దిక్కుల గోడలకి గుద్దుకుని
సృష్టి ఆవలి తీరానికి చేరుకుంటున్నాయి
ఒక్క దీపాన్ని కూడా-
కోయడానికి ప్రయత్నించకు
మిత్రమా!
ఆ చెట్టు నీడలోనే భూస్థాపితం అయిపోగలవు!
సహస్ర దీపాల శిరస్సుతో—
ధరిత్రికి దగ్గరగా జరిగింది చెట్టు!!

—కళాశాస్త్రి